RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -224 పేజీలు - 08 వెల - 04/- శనివారం 14 జూన్ 2025

# బ్లాక్ బాక్స్ లభ్యం



## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్,,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. మిగతాది 2లో...



## ఇంటింటికీ 'తొలి అడుగు' విజయయాత్ర

### హామీల అమలును ప్రజలకు వివరించండి

- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి:** ఏడాది పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి చేరవేయాలని పార్టీ శ్రేణు లకు చంద్రబాబుసూచించారు. 23 నుంచి పార్టీ నేత లు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరిం చాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. మిగతాది 2లో...

## కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు
- వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న.. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకర మని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో మిుతాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయనిమిగతా 2లో...



## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

- బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం
- మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక

**న్యూఢిల్లీ,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** ) :అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కోర్టులో మిగతా 2లో...

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

- మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం



**పటాన్‌చెరు,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివా రు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ- సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. మిగతాది 2లో...



## కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

- అక్రమ కేసులపై పోరాటంలో లీగల్ సెల్ పనితీరు భేష్
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సులో అంబటి రాంబాబు

## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

- అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి
- వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక

**విజయవాడ,,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి మిగతాది 2లో...



## తప్పలు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

- నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని
- దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు
- అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్టణం,,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



## హామీల అమలును ప్రజలకు వివరించండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీ-లు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి. ఇప్పటి వరకు 2 కోట్ల మంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్ నుంచి భోగాపూరం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం'అని సీఎం తెలిపారు. ఈ నెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు.

## సిఆర్‌డిఏ టెంటర్లకు ఆమోదం

**అమరావతి,,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో సీఆర్‌డీఏ అథారిటీ- 49వ సమావేశం జరిగింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,052 కోట్లతో టెండర్లు పిలవడానికి ఆమోదించింది. సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవేకు కలిపేందుకు రూ.682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ- నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టాణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ పర్యటనలో లక్నో లో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాలిడ్ వేస్ట్ ప్లాంట్లు- ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని వివరించారు.

## కూటమిసర్కార్‌కు చెంపపెట్టు: భూమన

**తిరుపతి,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** కూటమి ప్రభుత్వం ప్లాన్ ప్రకారం సాక్షి మీడియాపై దాడులు చేయించారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు.. ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టిందని పేర్కొన్నారు. సాక్షి ఆఫీసులపై దాడి చేసిన గూండాలను అరెస్ట్ చేయాలని భూమన కరణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

### - సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** :అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అహ్మదాబాద్‌లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు-చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు-చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు-, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరారు. మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

## 9 ఏళ్ల క్రితం కేసు కొట్టేయండి

### - 20కి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** :తొమ్మిదేళ్ల క్రితం గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ- గదిని జేసీబీతో కూల్చి వేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్‌రెడ్డితో పాటు- ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్ది రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి హైకో ర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీ-సులు జారీ చేసిన హైకోర్టు.. విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసుల మీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడు లు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీక రణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది. విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసింది. కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబేట్‌లో అమరావతి దేవతల రాజధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొమ్మినేని ఆయనను వారించకుండా చర్చను కొనసాగించారు. దీనిపై రాజధాని ప్రాంతం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. మహిళలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా.. ఆ ఇద్దరు గానీ, సాక్షి యాజమాన్యం గానీ కనీసం క్షమాపణలు చెప్పలేదు. ఈ క్రమంలో రాజధాని ప్రాంత దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కృష్ణంరాజు, కొమ్మినేని, సాక్షి యాజమాన్యంపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు- పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో కొమ్మినేని హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజుకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయ పడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లో కి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామారాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ- సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు- చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు- సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది.

## తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

రాంబాబు మాట్లాడుతూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలని పేర్కొన్నారు.రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటు-ంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతు న్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటు-ంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

# ప్రజలకు మరింత చేరువగా న్యాయ సేవలు

## కేంద్రం నుండి నిధులు రాబట్టేందుకు కృషి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ

### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి ,జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో న్యాయశాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, ముఖ్య అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన కోర్టుల భవనాలకు, గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రాంతాలలోని న్యాయవాదుల సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో అవసరాలు, డిమాండ్లను బట్టి నూతన నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేసి కేంద్ర న్యాయ శాఖకు నివేదించి నిధులు రాబట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని న్యాయశాఖ కార్యదర్శికి మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలో గ్రామ న్యాయాలయాలను ప్రారంభించేందుకు న్యాయశాఖ తరఫున అన్ని చర్యలు చేపట్టి, ఆర్థిక శాఖకు నివేదించి సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల పనితీరును మెరుగుపరిచేందుకు, అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు, ఇందుకు అవసరమయ్యే నిధులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఈ- కోర్టులను ఏర్పాటు చేసే ప్రాజెక్టు



కార్యరూపం దాల్చేలా హైకోర్టు కు నివేదించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. ప్రజలు న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా న్యాయ,చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు, సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని న్యాయశాఖ అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశించారు.

#### మైనారిటీలకు బాసటగా తల్లికి వందనం

#### గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ది

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో భాగంగా తల్లికి వందనం పథకం మైనారిటీల కుటుంబాలకు ఎంతో బాసటగా నిలిచిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తల్లికి వందనం పథకంలో మైనారిటీలకు చేకూరిన లబ్ధికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ధి అర్హులైన మైనార్టీలకు చేకూరిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 4.81 లక్షల మంది ముస్లిం (దూదేకుల, నూర్ భాషా కులాలకు మినహాయించి), క్రిస్టియన్ మైనారిటీల విద్యార్థులకు రూ. 718.95 కోట్లు ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల అకౌంట్ల లోకి జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 2023-2024లో కేవలం 3.12 లక్షల మంది విద్యార్థులకు రూ. 468 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం నేతృత్వంలో తల్లికి వందనం పథకంలో 54 శాతం అదనంగా, 1.69 లక్షల మంది విద్యార్థులకు రూ. 250.94 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 66414 మందికి, బిసి- ఈ ముస్లింల విభాగంలో 4,01,825 మందికి, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 12,761 మందికి, మొత్తం 4.81 లక్షల మందికి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా మైనారిటీల కుటుంబాలకు లబ్ధి చేకూరడం పట్ల మైనారిటీలందరూ ఆనందంలో ఉన్నారని మంత్రి ఫరూక్ పేర్కొంటూ మైనారిటీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# నాగేశ్వరరావు యాదవ్ ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేయండి.

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపేట రాంబాబు.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 12:** బడుగు బలహీన వర్గాల నాయకుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాగేశ్వరావు యాదవ్ సేవలను గుర్తించి కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ గ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ మేరకు కర్నూలు పట్టణంలోని బీజాంపు సమీపంలో గల బీసీ భవన్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఈనెల 15వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు నంద్యాల పట్టణంలోని టేక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ప్రమాణ స్వీకారోత్సవం ఈ ప్రమాణ స్వీకారోత్సవ



కార్యక్రమానికి ఉమ్మడి చెందిన మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు శాసన మండల సభ్యులు నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జిలు రాష్ట్ర జిల్లా స్థాయి చైర్మన్లు మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారని, ఆయన తెలిపారు కనుక ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు బిసి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే బాలాజీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎంబీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శివన్న, అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పీజీ వెంకటేష్ ,కర్నూలు జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సుగురు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రామకృష్ణ , నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు మంగలి రవికుమార్. బీసీ విద్యార్థి సంఘం పవన్ దిలీప్. తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ గంగా భవాని దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:** నంద్యాల పట్టణంలోని కుందూ నది ఒడ్డు నవెలసిన శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయం 16వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు, నందవరం సురేష్, తెల్లాకుల రామకృష్ణ,మంజీరా సీడ్స్ మద్దిలేటి గార్లను ఆలయ కమిటీ సభ్యులు అందరూ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీ గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత పట్టు శాలువాలు, పూలమాలతో ఘనంగా



సన్మానించారు. ఈ సంధర్భంగా రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ, శ్రీ గంగా భవాని అమ్మవారి దేవాలయం 16వ వార్షికోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించడం, పెద్ద సంఖ్యలో రజక సోదర, సోదరీ, యువకులు పాల్గొనడం రజకుల ఐక్యతకు శుభసూచికమని తెలిపారు. రానున్న రోజుల్లో మా వంతుగా గంగమ్మ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.ముఖ్యంగా మా రజక సామాజిక వర్గం సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే,రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి, రజకుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి, రజకులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కనీసం 5% శాతం కేటాయించాలని, జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో రజక కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసారు.

# ఆర్ జి ఎం కళాశాల నందు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం.

## -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఆర్ జి ఎం కళాశాల నందు నంద్యాల రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాఠశాలలు మరియు కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలను తరలించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాల గురించి వివరించడం జరిగింది. మెరుగైన భద్రత మరియు పర్యవేక్షణ కోసం అన్ని విద్యా సంస్థ బస్సులలో సీసీ టీవీ లు మరియు డాష్ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయడం వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించి స్పష్టత ఇవ్వబడింది. విద్యార్థుల రవాణా చేయు సమయంలో సమయ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మరియు అతివేగం మరియు రద్దీని నివారించాలని డ్రైవర్లకు సూచించబడింది.అలాగే బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్డేట్ చేసుకోవాలి అని సూచించారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి కాలక్రమేణా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం, అలాగే డ్రైవింగ్‌కు అనుమతించబడిన వయస్సు పరిమితిని ఖచ్చితంగా పాటించాలన్న సూచనలు చేశారు. ఈ కార్యక్రమం నందు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడం అవగాహన కల్పించడం, విద్యార్థుల రోజువారీ ప్రయాణంలో భద్రత మరియు శ్రేయస్సును లక్ష్యంగా పెట్టుకోవాలని డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఐశ్వర్య రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# ధర్మాచరణము మీదనే వ్యక్తి వికాసము

## సమాజాభ్యుదయము ఆధారపడి ఉన్నవి.

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు జూన్ 13:** వ్యక్తి వికాసము సమాజం మీదను, సమాజాభ్యుదయము వ్యక్తి మీదను పరస్పరం ఆధారపడి ఉన్నందున ప్రతి వ్యక్తి ధర్మాన్ని ఆచరించవలెనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూలూరు గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా సి. తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు, బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు బాసటగా

# తల్లికి వందనం.!

### -గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ది.

**-4.81 లక్షల మంది మైనారిటీ విద్యార్థుల తల్లుల అకౌంట్లకు రూ. 718.95 కోట్లు.**

**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో భాగంగా తల్లికి వందనం పథకం మైనారిటీల కుటుంబాలకు ఎంతో బాసటగా నిలిచిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తల్లికి వందనం పథకంలో మైనారిటీలకు చేకూరిన లబ్ధికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వం కంటే 54 శాతం ఎక్కువ లబ్ధి అర్హులైన మైనార్టీలకు చేకూరిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 4.81 లక్షల మంది ముస్లిం (దూదేకుల, నూర్ భాషా కులాలకు మినహాయించి), క్రిస్టియన్ మైనారిటీల విద్యార్థులకు రూ. 718.95 కోట్లు ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల అకౌంట్ల లోకి జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 2023-2024లో కేవలం 3.12 లక్షల మంది విద్యార్థులకు రూ. 468 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం నేతృత్వంలో తల్లికి వందనం పథకంలో 54 శాతం అదనంగా, 1.69 లక్షల మంది విద్యార్థులకు రూ. 250.94 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 66414 మందికి, బిసి- ఈ ముస్లింల విభాగంలో 4,01,825 మందికి, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 12,761 మందికి, మొత్తం 4.81 లక్షల మందికి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా మైనారిటీల కుటుంబాలకు లబ్ధి చేకూరడం పట్ల మైనారిటీలందరూ ఆనందంలో ఉన్నారని మంత్రి ఫరూక్ పేర్కొంటూ మైనారిటీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.



# హజ్ యాత్రికుల తిరుగు ప్రయాణం ప్రారంభం.

**హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో దిగిన 49 మంది తొలి బృందం.**

**ప్రభుత్వ ఏర్పాట్ల పై సంతృప్తి.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 13:**హజ్ యాత్ర-2025కు బయలుదేరి వెళ్లిన యాత్రికులు తమ ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరుగు ప్రయాణాల రాక ప్రారంభమైందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం అమరావతిలో ప్రకటన విడుదల చేశారు. లిరాష్ట్రం నుండి బయలుదేరిన 1618 హజ్ యాత్రికులలో తొలివిడతగా శుక్రవారం (13.06.2025) 49 మంది యాత్రికులు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు సురక్షితంగా చేరుకున్నట్లు తెలిపారు.హజ్ యాత్రికులందరికీరాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హజ్ యాత్ర లో పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్ లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.హజ్ యాత్రకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు హైదరాబాదు కు చేరుకున్న తొలి బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:** నంద్యాల టేక్కె మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు . అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రులు నారా లోకేష్ కి, ఎన్ఎండి ఫరూక్ కి మరియు టీడీపీ నాయకులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.?

## ఉపాధి హామీ కార్మికులతో రక్తదాన ప్రతిజ్ఞ.

### -డోన్ సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ వెంకటేశ్వర్లు.




**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 13:** అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్,జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల ల ఆదేశాల మేరకు శుక్రవారం నాడు కొచ్చేరు వు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులతో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కొచ్చేరువు వెంకటేశ్వర్లు వారితో రక్తదానంపై అవగాహన, మరియు ప్రతి ఒక్కరూరక్త దానము చేయాలని, రక్తదానంపై ప్రతి ఒక్కరిని అవగాహన కల్పించాలని వారితో ప్రతిజ్ఞ చేయించడమైనది.ఇందులో పాల్గొన్నవారు రెడ్ క్రాస్ సభ్యులు మరియు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పి రామాంజలు నాయుడు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలన కానుకగా తల్లికి వందనం.

### -ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 13:** కూటమి ఏడాది పాలన అయిన సందర్భంగా ఈ రోజు తల్లులకు కానుక గా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలు చేశామన్నారు. 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు, తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేశామన్నారు, 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేశామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసింది కూటమి ప్రభుత్వం అని అన్నారు.అహ్మదాబాద్ - లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఈ దుర్ఘటన పై సంతాపం ప్రకటిస్తూ, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. క్షతగాత్రులు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

# కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య.!

### పాఠశాలలో బ్యాగ్స్,స్కూల్ డ్రెస్సులు,పుస్తకాలు పంపిణీ.

### -విద్యార్థులకు పంపిణీ చేసిన 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తుందని బుగ్గరాముడు అన్నారు 38వ వార్డు నందమూరి నగర్ లో స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో కలిసి ప్రతి విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ కిట్లు అందించారు అనంతరం హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తున్నదని,పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని రూమ్స్ తక్కువ ఉన్నాయి అని మన నంద్యాల ఎమ్మెల్యే న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ దృష్టికి తీసుకుని వెళ్లాలని ఆయన కోరారు. అలానే పాఠశాలలో టేబుల్ ,బీరువా అందుబాటులో లేవని మీ సహాయ సహకారాలు మా పాఠశాలకు అందాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో 38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, డ్రెస్సులు, పుస్తకాలు పంపిణీ చేశారు అనంతరం వారు. మాట్లాడుతూ హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి సూచనల మేరకు కచ్చితంగా ఈ సమస్యలను నంద్యాల ఎమ్మెల్యే మంత్రివర్యులు ఎంఎండి ఫరూక్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి కచ్చితంగా తీసుకువెళ్లి ఈ పాఠశాలను అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు అలానే ,రూమ్స్, విషయం కూడా మన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ,రాష్ట్ర యువ నాయకుడు ఎన్.ఎం.డి ఫయాజ్ దృష్టికి కూడా తీసుకెళ్తానని తెలిపారు పాఠశాలలో హెచ్ఎం కోరిక మేరకు పాఠశాలకు బీరువా,టేబుల్, ఉచితంగా ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు.అలానే ప్రభుత్వ పాఠశాలలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకం కొరకు సన్న బియ్యం సరఫరా చేయడం జరిగిందని వీటిని ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని హెచ్ఎం నారాయణరెడ్డిని కోరారు.100% విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీసుకునేటట్లుగా చూడాలని వారు సూచించారు.అంతే కాక మన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు గారు సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం కూడ నిన్ననే ఎంత మంది పిల్లలు చదువుతే అంత మంది పిల్లలకు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,చిన్న రాముడు, హిమమ్ హుస్సేన్, రాజు,ఎల్లయ్య,రత్నం శెట్టి, రమణ,షరీఫ్, ధనుజయుడు, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# వంటనూనె ప్యాకెట్లలో మోసాలను వినియోగదారులు గుర్తించండి.

### నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్




**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 13:** శుక్రవారం రోజు డోన్ కొండపేట రేణుక ఎల్లమ్మేశ్వరి దేవస్థానం నందు వినియోగదారుల రక్షణ సంఘం ఆధ్వర్యంలో వినియోగదారులకు వంటనూనె పై మోసాలను చేస్తున్న వ్యాపారస్తుల గురించి ఒక ఆయిల్ ప్యాకెట్ పై ఎంత తేడా ఉన్నది అనే విషయాలపై వినియోగదారులను అవగాహన భావించడం జరిగినది. ఈ సందర్భంగా ఏ నాగరాజు మాట్లాడుతూ.. ఫ్రీడమ్ ఆయిల్ ప్యాకెట్ పై ఒక లీటరుని ముద్రించడం జరిగినది. ముద్రించిన అక్షరంలను తెలియజేశారు. అదే విధంగా ఇంటెక్స్ అనే ఆయిల్ ప్యాకెట్ పై 500 ఎంఎల్ గా ముద్రించడం జరిగినది. ఫ్రీడం ఆయిల్ ప్యాకెట్ ఇంటెక్స్ ఆయిల్ ప్యాకెట్ రెండు ఒకే విధంగా ఉంటాయి. అయితే వినియోగదారులు వాటిపై ముద్రించిన లీటర్లను పరిశీలించకుండా లీటర్కు డబ్బులు పెట్టి అర లీటర్ ఆయిల్ ప్యాకెట్ కు ఒక లీటరు డబ్బులు చెల్లించి వినియోగదారుడు నష్టపోతున్నాడు. అదేవిధంగా ప్రెస్ గోల్డ్ ఆయిల్ ప్యాకెట్ ఆఫ్ లీటర్ ప్యాకెట్ పై 400 గ్రాములుగా ముద్రించి ఉన్నారు. దాదాపు 55 గ్రాముల ఆయిల్ తక్కువగా ఉంటుంది కానీ వినియోగదారుడు ఆఫ్ లీటర్ కు డబ్బులు చెల్లించి తీసుకొని పోతున్నాడు ఒకసారి వినియోగదారుడు ఆయిల్ ప్యాకెట్ పై ముద్రించిన ఎంఆర్పి రేటు ఎక్స్పైరీ డేటు ఎన్ని లీటర్లు ఉన్నది అనే విషయాలను చూడకుండానే ఆఫ్ లీటర్ నూనె ఎక్కువ ఒక లీటర్ డబ్బులు చెల్లించి వినియోగదారుడు నష్టపోతున్నాడు. మోర్ మార్కెట్ ఇతరత్రా సూపర్ బజార్లలో ఆయిల్ ప్యాకెట్ల యొక్క రేటు ఎంఎల్ ఇవన్నీ నోటీస్ బోర్డ్ పై రాయాలి, అలా రాయకుండా వినియోగదారునికి మోసం చేస్తున్నారు కావున ఆయిల్ తదితర విషయాలపై ఇన్కమ్ టాక్స్ సేల్ టాక్స్ అధికారులు ఏమాత్రం అవగాహన లభించడం లేదు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్ర వస్తువులు ఉన్నారు ఫుడ్ విజిలెన్స్ కమిటీలు కూడా నామమాత్రంగా పర్యటించడం వలన వినియోగదారుడు కాలం చెల్లిన ఆహార పదార్థాలు నాణ్యతలేని వంట నూనెలు తదితరులు తదితర వస్తువులు తిని అనారోగ్యానికి గురవుతూ చివరికి మరణానికి కూడా దారితీస్తున్నారు వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత మార్కెట్లపై అధికారులు వచ్చే దాడులు చేయించి వినియోగదారులకు న్యాయం చేయిస్తారని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల నాయకులు మనోహర్ వెంకటేశ్వర్లు కోటకొండ చిన్న మద్దయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కారాదు

### - సెట్కూరు సీఈఓ డా.. కె.వేణుగోపాల్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:** జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కొమ్మెమర్రి, డ్.హుస్సేనాపురం, నంద్యాల జిల్లా నందు డ్రగ్స్ దుర్వినియోగం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థులు చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు అయ్యే ప్రమాదం ఉందని కావున యువత మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని. డ్రగ్స్ వ్యాపారులు, విద్యార్థులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని డ్రగ్స్ వాహకులుగా వాడుకునే ప్రమాదం ఉందని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాత్కాలిక ఆనందం కొరకు సరదాగా ప్రారంభించిన చెడు అలవాట్లే దుర్వ్యసనాలుగా మారుతాయి, వీటివల్ల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో అనుబంధాలు తగ్గిపోయి, ఆర్థిక ఇబ్బందులు ఎదురు కొంటారని, జ్ఞాపక శక్తీ తగ్గి చదువు పట్ల అనాసక్తి కలుగుతుందని, ఉద్వేగాలు నియంత్రణలో ఉండవని కావున ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడ ను హాబీగా అలవర్చుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ శిక్షణా తరగతులతో జర్నలిజం కోర్సులు.

### -సి ఆర్ ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటికి నిమ్మరాజు వినతి.



**ఆంధ్ర ప్రగతి విజయవాడ జూన్ 13:** భవిష్యత్తు జీవనోపాధి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ శిక్షణా తరగతులతో జర్నలిస్టులకు జర్నలిజం సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించాలని సిఆర్ ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ను శుక్రవారం కలిసిన సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి రాష్ట్ర అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించామని ఆపై తొలి చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం ప్రారంభించామని నిమ్మరాజు తెలిపారు. ఈ తరగతులలో అందించిన సర్టిఫికెట్ల వలన ఆశించినంత ప్రయోజనం కన్పించలేదన్నారు. సెల్ఫోన్ వ్యవస్థ వలన ఏ ఒక్కరు ప్రసంగాలపట్ల దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారని అన్నారు. అసెంబ్లీ తరహాలో తరగతి గది వెలుపల సెల్ఫోన్లను సేకరించడం మంచిదన్నారు. 30 ఏళ్ల క్రితం గుంటూరులో సురేష్, తను కలిసి పనిచేసిన స్మృతులను నిమ్మరాజు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 14 జూన్ 2025

# ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది.

## ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై.

**ఆంధ్ర ప్రగతి తిరుపతి, జూన్13:** ప్రభుత్వ హామీలపై రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం తిరుపతి తాజ్ హోటల్ నందు సమీక్ష నిర్వహించి సమావేశంలో వచ్చిన పలు అంశాలను రాజ్యసభ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత మంత్రిత్వ శాఖల ద్వారా పెండింగ్ అంశాల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్ నందు ప్రభుత్వ హామీల పై రాజ్యసభ అధ్యయనం సందర్శన బృందం చైర్మన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఈ కమిటీ ప్రభుత్వ హామీల పై రాజ్యసభ చే ఏర్పాటుచేసిన కమిటీ అని దీనికి రాజ్యసభ చైర్మన్ భారత ఉపరాష్ట్రపతి ఉంటారని తెలిపారు. సాధారణంగా పలు నియోజకవర్గాలకు చెందిన రాజ్యసభ సభ్యులు



వారి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలైన పెండింగ్ ప్రాజెక్టులు నిధుల విడుదల నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై ప్రశ్నిస్తుంటారని వాటిపై ప్రభుత్వం ఇచ్చిన హామీల పై వాటి అమలు సమీక్షించడానికి ఈ ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ పలు రాష్ట్రాల సందర్శన చేసి సమీక్షిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సందర్శన చేయడం జరిగిందని, గౌరవ రాజ్యసభ సభ్యులు పార్లమెంటు నందు పలు ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నిధులకు సంబంధించిన అంశాలు, తదితర వివరాలు అడుగుతూ ఉంటారని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సదరు కమిటీ గుజరాత్ రాష్ట్ర అహ్మదాబాద్ నందు ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటనలో పలువురు చనిపోయిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి ఈ దుర్ఘటనపై మరియు బాధిత కుటుంబాలకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్ అంశాలపై చర్చించడం జరిగిందని సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల విడుదలకు, ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర వాటి అభివృద్ధి కొరకు అండగా ఉండేందుకు సుముఖంగా ఉందని అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నదని, ఏపీ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అని, దానికి నిధులకు అన్ని విధాలుగా అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయని అందులో ఏపీలో కూడా పలు ప్రాజెక్టులు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని అటవీ ప్రాంతాలలో జాతీయ రహదారులు విస్తరణకు అవకాశం లేని వాటిలో పర్మిషన్ లు రావడం కష్టమని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున శాటిలైట్ రహదారులు వస్తున్నాయని అందులో ముంబై నుండి చెన్నై కి ఆంధ్రప్రదేశ్ మీదుగా సదరు రహదారి వెళుతుందని తద్వారా చెన్నై రాష్ట్రమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ జాతీయ రహదారుల వలన కృష్ణపట్నం పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కెనరా బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ హామీలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం సభ్యులు బీరేంద్ర ప్రసాద్ బైశ్య, నీరజ్ డాంగి, బాబుభాయ్ జెసంగ్‌బాయి దేశాయ్, ఆర్ గిరిరాజన్,మొహమ్మద్ నదిముల్ హక్ డా, మేధా విశ్రామ్ కులకర్ణి, ఆదిత్య ప్రసాద్, శ్రీమతి దర్శన్ సింగ్, లహర్ సింగ్ సిరోయా, జిగ్నేష్ సోలంకి పాల్గొన్నారు.తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్, జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, కెనరా బ్యాంక్ ఎండి కే.సత్యనారాయణ రాజు, సిజిఎం అలోక్ అగర్వాల్, సర్కిల్ హెడ్ పాండురంగ మితాంతయ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండి అశోక్ చంద్ర, సీజీఎం సునీల్ కుమార్ చుగ్ పలువురు డీజీఎంలు వారి సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా

## క్రాంతి నగర్ ఏ.పీ. మోడల్ స్కూల్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13:**
ఏ.పీ. మోడల్ స్కూల్ – లో అడ్మిషన్లు ఆరవ తరగతికి విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశానికి ఆరంభమైనవి. ఏపీ మోడల్ స్కూల్ నందు దాదాపు 600 మంది విద్యార్థులు చదువుతుండగా విద్యార్థులను దృష్టిలో పెట్టుకోకుండా శిథిలావస్థకు చేరిన భవనమునందే విద్య కొనసాగింపు. గతంలో భవనానికి ఎలాంటి పటిష్టమైన శక్తి లేదని సంబంధిత ఇంజనీర్లు చెప్పి ఉన్నారు. ఇంజనీర్ల యొక్క నివేదిక జిల్లా కలెక్టర్ కు వివరించినప్పటికీ అలాగే భవనములో ఈ విద్యా సంవత్సరాన్ని కూడా కొనసాగించడం చాలా దుర్భరమైన పరిస్థితి. ప్రభుత్వ అధికారులకు ఏమాత్రం పిల్లల పట్ల శ్రద్ధ గాని, జరగకూడనిది జరిగిన తర్వాత ప్రభుత్వం దురదృష్టవశాత్తు ఇలాంటివి జరగకూడదని ఆనవాయితీగా మారినది. ఇప్పటికైనా త్వరలో ఈ సంవత్సరానికి ప్రభుత్వం గదులు వసతులు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ గదులు అద్దెకు తీసుకొని వెంటనే పిల్లలు యొక్క భవిష్యత్తుకు నాంది పలుకుతారని స్కూలు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రాధేయపడుతున్నారు. ఈరోజు చిన్నపాటి చినుకుల – కే బిల్డింగ్ చెమ్మ విడిచి కింద నీరు చేరినది ప్రతి గది ఏ క్షణములోనైనా పడేటువంటి పరిస్థితి ఏర్పడింది. ఏ విపత్తు సంభవించిన పూర్తి బాధ్యత కలెక్టర్ ది. గతంలో పిల్లల తల్లిదండ్రులు స్వయాన కలెక్టర్ కు సమాచారం అందినప్పటికీ కలెక్టర్ గారు ఎందుకు స్పందించి సంబంధిత విద్యాశాఖ వారికి తెలిపినప్పటికీ ప్రైవేట్ బిల్డింగ్ లోకి ఎందుకు



మార్చలేదో సంబంధిత ఎం.ఈ. ఓ. డి.ఇ.ఓ కి వారే వివరణ ఇవ్వవలసిన బాధ్యత వారికే కలదు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు తో ఆడుకుంటున్న విద్య శాఖ అధికారులు. ఏ క్షణమైనా భవనం కూలిపోయే ప్రమాదం ఉన్నది.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన

## నంద్యాల తహశీల్దార్,మున్సిపల్ కమీషనర్ లకు శుభాకాంక్షలు తెలిపిన తాటికొండ బుగ్గరాముడు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 13: నంద్యాల అర్బన్ తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సత్య శ్రీనివాసులుని అలాగే నంద్యాల మున్సిపల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శేషన్న ను వారి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల వైయస్సార్ నగర్ 38 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు. ఈ సందర్భంగా వారు వార్డుకు సంబంధించిన పలు విషయాలను గురించి చర్చించడం జరిగింది.

# యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి.

**-జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 13:**
జిల్లా ఉపాధి కల్పనా శాఖ మరియు జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ), డోన్ నందుఉపాధి అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి మాట్లాడుతూ ఐటిఐ శిక్షణ పూర్తి చేసిన వారికీ ప్రభుత్వ రంగం తో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా పుష్కలమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఉద్యోగాలని చిన్న చూపు చూడకూడదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందులో చేరి అనుభవం పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తులు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగం చేస్తూ కూడా దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, స్వయంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికీ బ్యాంకు అధికారులతో మాట్లాడి లోన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా" వేణుగోపాల్ , కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద రెడ్డి, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ దైనందిన జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలి.

## డోన్ ఆర్డీఓ నరసింహులు.

**ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల/ నంద్యాల, జూన్ 13:**
ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం,




మహానంది తదితర పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా



ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.




# బెజవాడలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం రెడీ

విజయవాడ, **జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. విజయవాడలోని పోలీసు కంట్రోల్ రూం వద్ద నూతనంగా నిర్మించిన స్టాలిన్ సెంట్రల్ భవనంలో ఏర్పాటు చేసిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాన్ని ఈ నెల 16న ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టి రబిశంకర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలో మొత్తం 19 రాష్ట్రాల్లో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. కొత్తగా 20వ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో కొలువుదీరనుంది. ఇప్పటికే ఈ భవనంలో ఆడిట్ జనరల్ కార్యాలయం ఉంది.

# బెలుం గుహలకు వారసత్వ జాబితాలో చోటు

## మంత్రి దుర్గేష్ హర్షం



అమరావతి,**జూన్ 13 ఆంధ్ర ప్రగతి :** పురాతన సంస్కృతీ వారసత్వానికి ప్రతీక అయిన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గుహలకు భౌగోళిక వారసత్వ జాబితాలో చోటు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. భౌగోళిక వారసత్వ ప్రదేశంగా వచ్చిన గుర్తింపుతో మరింత అభివృద్ధికి అవకాశం ఉందని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సుమారు 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వందల ఏళ్లనాటి ఈ గుహలకు పర్యాటకంగా మరింత ప్రాచుర్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాయలసీమలో పదుల సంఖ్యలో ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు అందమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటన్నింటినీ అభివృద్ధి చేస్తామని మంత్రి చెప్పారు.

# జనసేనలోని ప్రతి కార్యకర్తకు ఒక సోదరుడుగా అండగా ఉంటా.

**-పెద్ద కొట్టాల గ్రామంలో కోటి రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. :ఎన్ఎండి ఫిరోజ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 13:** నంద్యాల నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో నంద్యాల మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా పబ్బతి రవి కుమార్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన జనసేన నాయకుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నంద్యాల మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి రవికుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిస్వార్థంగా జనసేన కార్యకర్తలు తమ సాయశక్తుల కష్టపడి నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఎన్ఎండి ఫరూక్ సహకారంతో తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎంతో పోటీ ఉన్న ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డు డైరెక్టర్ పదవి తమ సామాజిక వర్గంలో ఏ ఒక్కరికి ఇంతా మంచి పదవి లభించలేదని మొదటిసారిగా జనసేన నాయకుడిగా తనకు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా ఎన్నుకోవడంతో పాటు తగిన గుర్తింపుతో పాటు గౌరవాన్ని అదనంగా అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి మరియు ఎన్ఎండి ఫిరోజ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో జనసేన నాయకుల కార్యకర్తల కష్టం మరువలేనిదని, రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గెలుపు కోసం నిస్వార్థంగా అహర్నిశలు కష్టపడిన జనసేన కార్యకర్తలకు తన గుండెల్లో ఎప్పటికి చోటు ఉంటుందన్నారు. జనసేన నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం తప్పక అందిస్తామని వారికీ ఏ సహాయం కావాలన్న ఒక సోదరుడిలా నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా పెద్ద కొట్టాల గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎండి ఫరూక్ గెలిచి ఏడాది తిరిగక ముందే దాదాపు కోటి రూపాయల నిధులతో పెద్ద కొట్టాల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు యువకుడు, నిజాయితీ గల నాయకుడు పబ్బతి రవి కుమార్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా రైతుల కష్టాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్, జనసేన నాయకులు సందీప్, మహేష్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేయండి: గవర్నర్

ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025ను 'రక్తాన్ని ఇవ్వండి. ఆశను ఇవ్వండి. కలిసి మనం ప్రాణాలను కాపాడుదాం' అనే ఇతివృత్తంలో జరుపుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో విద్యార్థులు, యువత అందరూ ఏపీ రెడ్‌క్రాస్ మొబైల్ యాప్ ద్వారా రక్తదాతలుగా నమోదు చేసుకోవాలని, స్వచ్ఛంద రక్తదానికి ముందుకు వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20 రెడ్‌క్రాస్ రక్త కేంద్రాల్లో రక్తదానం చేయాలని కోరారు



# ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్

## మొదటి రోజు దాడుల్లోనే ఇరాన్ ఉన్నత సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

**అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు**

**ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి**

**ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం**

**ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు**

**తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక**



మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

'ఆపరేషన్ రైజింగ్ లయన్' వివరాలు

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్ వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.

ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

అణు శాస్త్రవేత్తల మరణం

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్షీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్టు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్

## ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్

క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (%ఔజ%) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది. మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్ (58), జోష్ హేజెల్ వుడ్ (17) చివరి వికెట్ కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు. లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండో రోజు కూడా బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6/28) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. కమిన్స్‌కు తోడుగా మిచెల్ స్టార్క్(2/41) రెండు వికెట్లు తీయగా..జోష్ హాజెల్ వుడ్(1/27)కు ఓ వికెట్ దక్కింది. వర్షం అంతరాయం కలిగించడం



సౌతాఫ్రికా కొంపముంచింది. వర్షం అనంతరం పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌలర్లు నిప్పులు చెరిగారు. దాంతో ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0), స్టీవ్ స్మిత్(13), ట్రావిస్ హెడ్(9), బ్యూ వెబ్‌స్టర్(9), ప్యాట్ కమిన్స్(6) తీవ్రంగా నిరాశపరిచారు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ పోరాడాడు. ఈ జోడీని విడదీసే అవకాశాలను సౌతాఫ్రికా చేజార్చుకుంది. డీఆర్ఎస్‌లను వృథా చేసుకోవడంతో పాటు స్టార్క్ ఇచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోయింది. దాంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించాలంటే అద్భుతం జరగాలి. తొలి ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేయలేకపోయినా.. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 200 ప్లస్ లక్ష్యాన్ని అందుకోవడం కష్టమనే చెప్పాలి.

.........

# పసిడి పట్టేసింది

## షూటింగ్ వరల్డ్‌కప్‌లో సురుచి సంచలనం



మ్యూనిచ్ (జర్మనీ): భారత యువ షూటర్ సురుచి సింగ్ మరోసారి సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంది. 19 ఏళ్ల ఈ హరియాణా స్టార్ ఈ ఏడాది వరుసగా మూడోసారి ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత స్వర్ణం కొల్లగొట్టింది. శుక్రవారం ఇక్కడ జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో సురుచి 241.9 పాయింట్లు స్కోరు చేసి చాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, ఫ్రాన్స్ షూటర్ కామిల్లె (241.7) రజతానికి, చైనాకు చెందిన యావో కియాన్‌గ్జువాన్ (221.7) కాంస్యానికి పరిమితమయ్యారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్‌కిదే తొలి పసిడి పతకం. ఇప్పటికే అంజుమ్, సిఫ్ట్ కౌర్ కాంస్యాలు నెగ్గారు. ఇక.. ఈ ఏడాది ఆరంభంలో బ్యూనస్ ఎయిర్స్, లిమా వేదికల్లో జరిగిన వరల్డ్ కప్‌లలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.

# అభిమానుల నుంచి అలాంటి ప్రేమ నాకెప్పుడూ దక్కలేదు : నొవాక్ జకోవిచ్



%రోజర్ ఫెడరర్, రఫెల్ నడాల్ లాగా తనకు ప్రేక్షకుల ప్రేమాభిమానాలు దక్కలేదని టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ అన్నారు. తానెప్పుడూ టెన్నిస్ ప్రపంచంలో ఫెదరర్, నడాల్ తరువాతి స్థానంలోనే ఉండిపోయానని అన్నారు. నడాల్, ఫెదరర్, జకోవిచ్‌ను టెన్నిస్ దిగ్గజ త్రయంగా పిలుస్తారు. వయసులో జకోవిచ్ నాడాల్ కన్నా ఏడాది, ఫెదరర్ కన్నా ఐదేళ్లు చిన్న. అయితే, ఆటలో మాత్రం ఇద్దరినీ అనేక సందర్భాల్లో అధిగమించాడు. నడాల్, ఫెదరర్ నెలకొల్పిన పలు రికార్డులను బద్దలుకొట్టాడు. 2011లో తొలిసారిగా టాప్ పొజిషన్‌లోకి వచ్చాడు.

ఆటలో మంచి నైపుణ్యం కనబరిచినా కూడా జనాల అభిమానం మాత్రం పొందలేకపోయిన విషయాన్ని జకోవిచ్ అంగీకరించాడు. తల్లిదండ్రుల ప్రేమను పొందలేని సంతానంగా భావించేవాడినని అన్నారు. తన ప్రవర్తన తీరు మార్చుకుంటే జనాల అభిమానం లభిస్తుందేమో అని కూడా అనిపించేదని అన్నాడు. 'తల్లిదండ్రులకు అక్కర్లేని పిల్లాడిలా అనిపించేది. నా తీరు కూడా అందుకుతగ్గట్టే ఉండేది. బహుశా నా తీరు మార్చుకుంటే అభిమానుల ప్రేమ దక్కుతుందని భావించి అలాగే చేశా. కానీ ఫెదరర్, నడాల్‌కు దక్కిన ప్రేమాభిమానాలు నాకు దక్కలేదు. ఓ తక్కువ స్థాయి వ్యక్తి క్రీడలోకి వచ్చాడని అనుకున్నారు. కానీ నేను నెం.1 అవుతా అని గట్టిగా చెప్పా. ఇది ఎందుకో ఎవరికీ నచ్చలేదు' అని జకోవిచ్ అన్నారు.

క్రీడలో తన ప్రత్యర్థులకు అపాయం తలపెట్టాలని తనకు ఎప్పుడూ ఉండదని జకోవిచ్ అన్నాడు. వారిపై ద్వేషం, ఆటలో పైచేయి కోసం ఏదైనా చేయాలని కూడా తాను అనుకోనని అన్నాడు.

క్రీడాకారులుగా తాము గెలుపు కోసం పోరాడతామని, ఆ సమయంలో ప్రతిభ కనబరిచిన వారే విజేతగా నిలుస్తారని అన్నారు. తనకు ఫెదరర్, నడాల్ అంటే గౌరవమేనని అన్నాడు. అయితే, నడాల్‌తో మరింత సఖ్యతగా ఉండేవాడినని తెలిపాడు.

# అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే..

## ఇంగ్లాండ్ తో 20 నుంచి లీడ్స్ లో తొలి టెస్టు



ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ 2025-27 సైకిల్ ను ఈసారి విదేశాల్లో భారత్ ప్రారంభించబోతోంది. ఐదు టెస్టుల సిరీస్ తో ప్రతిష్టాత్మక పోరును మొదలు పెట్టనుంది. ఇంగ్లాండ్ తో ఈనెల 20 నుంచి లీడ్స్ మైదానంలో జరిగే తొలి టెస్టు ద్వారా చాలెంజింగ్ టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఇక ఈ సారి దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే టీమిండియా ఈ టూర్ చేస్తోంది. పేపర్ పై అంత అనుభవం లేకుండా కనిపిస్తున్న భారత జట్టులో ప్రతిభకు కొదువలేదు. ఇప్పటికే దేశవాళీతోపాటు వివిధర రకాల ఎన్నో మ్యాచ్ ల్లో రాణించిన అనుభవం భారత్ సొంతం. అయితే ఈ సిరీస్ లో అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే ఉంది. సరికొత్తగా ప్రారంభం కాబోతున్న ఈ లైనప్ లో ఎవరెవరు ఆడాలో, ఇప్పటికే పలువురు దిగ్గజాలు సూచనలు చేశారు. తాజాగా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప.. ఇంగ్లాండ్ లో బరిలోకి దిగబోయే భారత బ్యాటింగ్ లైనప్ పై వ్యాఖ్యానించాడు. ఒక ఓపెనర్ గా యశస్వి జైస్వాల్ ఖాయం కాగా, ప్రస్తుత టూర్లో సత్తా చాటిన సీనియర్ బ్యాటర్ లోకేశ్ రాహుల్ ను జైస్వాల్ కు తోడుగా ఓపెనింగ్ చేయించాలని సూచిస్తున్నాడు. ప్రస్తుత టూర్లో ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఒక సెంచరీ, ఫిఫ్టీతో సత్తా చాటాడు. అలాగే గతంలో ఇంగ్లాండ్ తోపాటు ఆసీస్ లోనూ రాణించిన అనుభవం అతని సొంతమని చెప్పాడు. ఇక నెంబర్ త్రీలో ఐపీఎల్లో విశేషంగా రాణించిన సాయి సుదర్శన్ ను తీసుకోవాలని సూచిస్తున్నాడు. దీంతో టాప్ త్రీ బలంగా ఉంటుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో నెంబర్లో కెప్టెన్ శుభమాన్ గిల్, ఐదో స్థానంలో అనుభవం గల కరుణ్ నాయర్ ను ఆడించాలని సూచించాడు. అప్పుడే బ్యాటింగ్ లో స్థిరత్వం ఉంటుందని పేర్కొన్నాడు. ఇక ఆరో నెంబర్లో డాషింగ్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ను బరిలోకి దించాలని పేర్కొన్నాడు. ఇక ఏడో స్థానంలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించాలని సూచించాడు. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా ఆడిస్తే, అటు నాలుగో పేసర్ గానూ, ఇటు బ్యాటింగ్ లోనూ డెప్త్ ఉంటుందని పేర్కొన్నాడు. ఎనిమిదో స్థానంలో వెటరన్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను ఆడించాలని సూచించాడు. దీంతో కుల్దీప్ యాదవ్ ను పక్కన పెట్టాలని పేర్కొన్నాడు. ఇక పేస్ బాధ్యతలను జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలకు అప్పగించాలని, వీరికి తోడుగా నాలుగో పేసర్ గా నితీశ్ ఉంటాడని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ పరిస్థితులకు ఇదే బెస్ట్ బ్యాటింగ్ లైనప్ అని విశ్వాసం వ్యక్తం చేశాడు. తాజా లైనప్ తో జట్టు సమతూకంతో ఉందని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా అటు కోచ్ గౌతం గంభీర్, ఇటు కెప్టెన్ గిల్ ఆలోచలకు తగిన ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉంటుందో తెలియాలంటే మరో వారం రోజులు ఆగక తప్పని పరిస్థితి నెలకొంది.

### ఇంగ్లాండ్ పర్యటన నుంచి వెనుదిరిగిన గంభీర్



టీమ్ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్?లో ప్రత్యర్థి ఇంగ్లాండ్?తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్?ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్?లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్?తో ఇన్?ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్?కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్?కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్?కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు. అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది. భారత టెస్టు జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మ్‌దునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%యూవీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..



దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హొటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.

# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?



ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది




# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.